# పేలపిండికథ

## 1

పేల పిండి కథ చాలామందికి చదువరులకు తెలిసే వుంటుంది, తెలియకపోతే టూకీగా చెప్తాను. ఒకబ్రాహ్మడు భోక్తగా బ్రాహ్మణార్థాని కెళ్లాడు, పితృదినంనాడు భోజనం ఆలస్యమౌతుంది, పదార్థాలు చాలావుంటాయి, పప్పు, చారూ, నువ్వుల పిండి, నాలుగు కూరలు, అన్నం నెయ్యి, మజ్జిగా, బూరెలూ, తద్దినంనాడూ గృహస్థూ భోక్తా గూడా యేకభుక్తం చేయాలి. అన్ని కడుపారా తిన్నాక, రాత్రికి భోజనంచేస్తే అరగదు, ఆకలీ వుండదు. తద్దినం జరిపిన గృహస్థు ఒక ముంతనిండా పేలపిండి నింపియిచ్చి, స్వామీ! రాత్రికిబాగా పొద్దుపోయాక యేమైనా భుజించాలనివుంటే మజ్జిగకలిపి యీపేలపిండి తినండి అని పంపాడు.

రాత్రి అయింది, నిద్ర ఆవరించింది. పేలపిండి తినలేదు, చాపమీద పడుకుని కాళ్ల కింద పేలపిండి కుండషంచి నిద్రపోతూ కలగన్నాడు భోక్త. ఆపేలపిండి అమ్మితే డబ్బు వస్తుంది, ఆ డబ్బుతో కోడినికొని దానిని అమ్మితే మేకను కొనవచ్చు, అది పిల్లలను పెడుతుంది, అన్నిటినీఅమ్మి ఆవును కొంటాను, అది దూడలను పెడుతుంది, మందను అమ్మి భాగ్యశాలి అయి మేడకట్టగానే పిల్లనిస్తామని వస్తారు. పెళ్లిఅయి కొడుకు పుడతాడు, పేరు పెట్టాలి. తాను సూచించినపేరు భార్య ఒప్పుకోదు, దాంతో తగాదాపడి భార్యను తన్నాడు భోక్త, మెలకువ వచ్చి చూస్తే పేలపిండి ముంతను తన్నితే అది పగిలి, పేలపిండంతా నేలపాలైంది.

నా దృష్టి అయిదువేల బహుమతీమీద పడింది. నిబంధనలు సులభంగా వున్నాయి, నేను సమర్థురాలను అనుకుని పోటీకి తెలుగునవల పంపాలని నిశ్చయించాను, రెండువందల యాభై పేజీల నవలవ్రాసి, యెందుకయినా మంచిదని, బాగా పేరుపొందిన ఒకరచయితకి చదివి అభిప్రాయ మివ్వమనీ, తప్పులుంటే చెప్పమనీ అడిగాను, మరొక చిత్తుప్రతి భర్తగారికిచ్చి నా ఆశయము కోరికా చెప్పాను.

తెలుగు జీవితం, తెలుగుదేశం, మౌలికం, సాంఘికం, వాడుకభాష, సంఘదురాచారం, నవరసాలూ, దైవమున్నాడనీ తర్వాత వ్యంగ్యం ద్వారా నొప్పించటం, చిన్న తిరుగుబాటూ నవల కుంటుపడకుండా చకచకా నడిచి పోవటం, నవలలో యెప్పుడూ కష్టాలూ క్లిష్టసమస్యలేనా? అని, స్థాయీ అనేచిన్న ఛాప్టర్‌వ్రాసి, అని రూల్సు పాటించానా లేదా చూసుకుని, ఒకపండగ జరుపుకున్నారని చాలా శ్రమపడి నవల పూర్తిచేశా.

బాగా చేయితిరిగిన రచయితేమో, సాలిగూళ్లు దులిపినట్టు, కాసిని తప్పులుదిద్ది పెద్దమనిషి తరహాగా రెండు మూడు సలహాలిచ్చి అక్కడా అక్కడా యిరికించమని ప్రోత్సాహమిచ్చి, బావున్నది. తప్పక మొదటిబహుమతీ యిస్తారు. పోటీకిపంపండి, అంగీకరిస్తారెందుకంటే అది మౌలికం, అనుకరణాగాదు, అనుసరణాగాదు, గ్రంథచౌర్యమూ గాదు, సాహిత్య చౌర్యమూగాదు అని భరోసాయిచ్చి నవలచేతికందించాడు,

భర్తగారూ నిరుత్సాహ పరచకుండా, ప్రోత్సాహమే యిచ్చారు, నువ్వు చెప్పదలచుకున్నది సూటిగా స్పెసిఫిక్‌గా

చెప్పావా? సైనాప్సిస్ రాశావా? ఇంకాచేతనైతే బొమ్మలు గూడావేయి పంపుదాము. అన్నారు.

చిత్తుప్రతికి సాపు తీసేప్పుడు ఒక పుటకు ఇరవై మూడు పంక్తులు మించకుండా, అంగుళం చోటు యెడమవైపు వదలి గీతకొట్టి, ఒకటిన్నర అంగుళంచోటుపైనా, కిందావదిలి, రెండు వందలయాభై పేజీల సాప్రి పూర్తి చేశాను. వేరేపుటమీద "ఇది నా మౌలిక రచన, అనుకరణ, అనుసరణా గాదు, తెలుగువారి జీవితము, పోటీనిబంధలు పాటించాను, పోటీకి పంపుతున్నాను అంగీకరింప బడనిచో తిప్పిపంపుటకు స్టాంపులు జతపరిచిపంపుతున్నాను. నా పూర్తి చిరునామా, అనిరాసి అంగీకరిస్తారని ఆశిస్తాను, అనివ్రాసి భవదీయ అని సంతకరెచేసి అపుట జోడించి మడతపెట్టి పెద్దకవర్లో చక్కగాదూర్చి యిచ్చాను. మా ఆయన అడ్రసువ్రాసి అతికించి పోస్టుచేశానని చెపితే సంతోషించాను.

## 2

అంగీకరించటమైనది అనే పుత్తరంకోసం వారపత్రికలో నానవల ఉగాదినుండి ధారావాహికంగా వారం వారం వస్తుందనే ఆశతోనూ, ఆచారప్రకారం, వాడుకననుసరించీ, వారం వారం రెండు పత్రికలు పంపుతారనీ, వారపత్రిక్కి చందా మానేయచ్చనీ గర్వంగా పక్కింటివారికి చూపవచ్చుననీ వాళ్లూమెచ్చుతారనీ, కలలుగంటూ రోజులు గడిపాను.

ఉగాదికీ సంక్రాంతికీ పోటీలు జరుగుతాయి, కథానిక

పడుతుంది, నవల ఆరంభమౌతుంది, పత్యేక సంచిక వెలు వడుతుంది.

ఇలా కలగంటూన్నే వున్నా చుట్టాలువస్తే, వోర్మివహించి, వారిని మెప్పించి పంపాను. కల రావటం మానలేదు, ఇంకా కథానికలూ, నవపికలూ నవలలూ వ్రాస్తూ వారపత్రికల్లో వేయించుకుని, ఒకసారి పేరువస్తే యిహ వేస్తూనే ఉంటారు, పేరుపొందుతాను, గుర్తింపు వస్తుంది. నేరపరిశోధక సాహిత్యం గూడా వ్రాస్తాను. అవి చాలా అమ్ముడుపోయే పుస్తకరూపేణా వస్తాయి. పబ్లిషర్సు త్వరగా అమ్ముడు పోతున్నాయని పారితోషిక మిస్తారు, అన్నిహక్కులూ రచయిత్రివేనని పుస్తకంలో అట్ట తిప్పగానే కంట బడుతుంది.

వేలల్లో అమ్ముడు పోతున్నాయనితెలిసి నిర్మాతలుచదివి వాటిని వెండితెరమీద కెక్కించాలని తీర్మానిస్తారు, మా యింటికి వస్తారు, మా ఆయనతో సంప్రదించి, మంచిబేరం నిర్ణయిస్తారని కలగంటున్నా, ఈ చిత్రము ఫలానా రచయిత్రి నవల ఆధారంగా నిర్మింపబడినది, అని వెండితెరమీద నాపేరు చదువుతానని కలగంటున్నా, కథను దృశ్యకావ్యంగా మార్చేందుకు కొనుక్కుంటారు, ఇదిగాక పుస్తక ప్రదర్శనలో నా రచనలు అడుగుతున్నారు, విరివిగా అమ్ముడు పోతున్నాయి, తరువాత డిమాండ్ హెచ్చి, రెండవ ప్రచురణ, మూడవ ప్రచురణకు వచ్చినాయి.

నారచన మీద వ్యాఖ్య పడింది ఆ పత్రికలో,
సన్మానం పూలదండ, అలా కల.

## 3

ఆనాడుపనిమనిషి నాగాపెట్టింది, కబురంపింది. ఇయ్యాల రాను, మా అమ్మాయి పెద్ద అయింది పండగ సేయాల,

మరీమంచిది అనుకుని గబగబా వీధిచిమ్మి కళ్లాపిచల్లి ముగ్గుపెట్టాను, దొడ్లోకెళ్లి గిన్నెలు పళ్లాలు చెంబులూ సబ్బావిమ్‌తో శుభ్రంచేసి తెల్లగా తళతళలాడించి షెల్ఫుమీద బోర్లించాను, గబగబా ఫలహారంచేశాను, నీళ్లువదిలాడు, నీళ్లు పట్టాను, పాలు కాచటమైంది. ఇల్లుచిమ్మాలని మెషీన్‌తో గదిలోకెళ్లాను పక్కలు దులిపివేసి దిళ్లుసర్ది, మంచాలకిందా చిమ్ముతున్నా. మా ఆయన పక్కదులుపుతూ పరుపు తిప్పివేద్దామని యెత్తితే తల్లింపు వేపున, నా నవల తిప్పి చంపబడినది, దానిపైన లావుపాటి ముక్కుగలిగిన యెర్రరంగు పెన్సిల్‌తో యాభై రెండు అని నంబరు వేయబడినది కంటబడింది, గుండాగినంత పనైంది, కూలబడ్డాను,

హాలులోంచి మా ఆయన కేక.

వినోదినీ! యెంతకీరావేం? కూరలూ, అరటిపళ్లూ వచ్చాయి కావాలా? కొంటావా లేదా? వాళ్లు బరువైన తట్టలు నెత్తిమీదుంచుకొని నిలబడివున్నారూ. రాలేం గదిలోనించి?

యెలాగైతేనేం లేవగలిగాను,

సాపు ప్రతిమీద యెర్రనంబరు చూస్తూ నిలబడివుంటే మా ఆయన లోపలికొచ్చి పాలిపోయిన మొహంతో వున్న నన్ను చూసి సాపు ప్రతినీ చూశారు. ఓదార్పుగానవ్వుతూ వీపుమీదా రాచారు,

అదా ఆసాపు ప్రతిచూశాయిలా అయిపోయినావూ? అది వచ్చివారమైది. నీకంటబడుతుందనే చూసి యేడుస్తావేమోననే దాచా. బీరువారో చాటున పెడదామని మరిచిపోయినా. ఉగాది పత్రిక వెలువడింది. పాకుడుతాళ్లు. అనే నవలకి మొదటి బహుమతి యిచ్చారుట వారం వారం ధారావాహికంగా వడుతుందిట మరోసారి ప్రయత్నిద్దువుగాని, కుక్కర్ కూస్తున్నది. వాకిట్లోకూరలు పళ్లు తెచ్చినవాళ్ళు నిలబడివున్నారు. కల చెదిరిపోయినట్టున్నాదిరా. అని లాకెళ్లారు 3

— ० —